విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

డంపింగ్ యార్డును తలపిస్తున్న ఆర్అండ్ బి గెస్ట్ హౌస్

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ డంపింగ్ యార్డును తలపిస్తుంది. అతిథులు విచ్చేసినప్పుడు సేద తీరడానికి, బస చేయడానికి వీలుగా నిర్మించిన ఈ గెస్ట్ హౌస్ మురికి కూపంగా మారింది. శిథిలావస్థకు చేరి పందులకు, మందు బాబులకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా గెస్ట్ హౌస్ నిలుస్తున్నప్పటికీ పట్టించుకునే సిబ్బంది కరువయ్యారు. ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులకు అతిథి గృహంగా ఉండాల్సిన భవనం, పురాతనమైనది కావడంతో ఎవరు ఈ గృహానికి రావడం లేదు. అతిథి గృహాన్ని పునఃనిర్మాణం చేయటంలో అధికారపార్టీ నాయకులు, ఉన్నతాధికారులు స్పందించకపోవటంతో ఆ ప్రాంతం మున్సిపల్ డంపింగ్ యార్డుగా మారింది. రాత్రి సమయంలో మందుబాబులకు అడ్డాగా మారి, అసాంఘిక శక్తులకు అడ్డాగా మారింది.

పందుల నియంత్రణకు కఠిన చర్యలు: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): నగరపాలక సంస్థ పరిధిలో ప్రధాన సమస్యగా మారిన పందుల బెడదను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకోనున్నామని కమిషనర్ హరిత తెలియజేశారు. పందుల పెంపక యజమానులతో గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పందుల పెంపకం కోసం నగరపాలక సంస్థ ప్రత్యేకంగా కేటాయించిన ప్రాంతా లలోనే వాటి జీవనం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్పొరేషన్ రూపొందించిన ఆదేశాలను పందుల పెంపక యజమానులు ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పందుల పెంపకానికి అవసరమైన అన్ని వసతులను తాము సూచించిన ప్రాంతాలలో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కల్పిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పందుల పెంపక యజమానులకు కమిషనర్ సూచించారు. అనంతరం అధికారులతో సమావేశమైన కమిషనర్ యూజర్ చార్జీల వసూళ్లను వేగవంతం చేయాలని, శానిటరీ కార్యదర్శుల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని ఆదేశించారు. సచివాలయాల వారీగా కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించి నిరంతరం పూర్తి చేసేలా పర్యవేక్షించాలని సూచించారు. మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ అభివృద్ధి పనులు ప్రజలు చెల్లిస్తున్న పన్నులతోనే సాధ్యపడుతున్నాయని పన్ను చెల్లింపుదారులకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. వర్షాకాలపు సమస్యలను పూర్తి స్థాయిలో అధిగమించేందుకు కాలువల్లో పూడికతీత పనులు, దోమల నిర్మూలన కు అవసరమైన ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వంటి చర్యలను పటిష్టంగా చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్‌వెంకటరమణ,పశువైద్యాధికారి డాక్టర్‌మదన్మోహన్ పాల్గొన్నారు.

సమ్మె నోటీసు ఇచ్చిన మునిసిపల్ కార్మికులు

విశాలాంధ్ర - కావలి : తమ సమస్యలు పరిష్కారం కానందున ఎప్పటి నుండైనా సమ్మెను చేపడుతామని ఏఐటీయూసీ అనుబంధ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కావలి మునిసిపల్ కమిషనర్ శివారెడ్డి ని మునిసిపల్ కార్యాలయంలో కలసి సమ్మె నోటీస్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ డిమాండ్లు అయిన ఇ.ఎస్.ఐ, ఈ-పాస్ కార్డులు ఇవ్వాలని, యుఏఎన్ నంబర్ కు కార్మికుల ఆధార్ లింక్ చేయాలన్నారు. డైలీ కార్మికులను ఆప్కాస్ నందు చేర్చి వారి జీతం రూ.12,000, హెల్త్ అలవెన్స్ రూ.6,000 ఇవ్వా లన్నారు. 60 సంవత్సరాల కారణంగా తొలగించిన కార్మికుల ఈపిఎఫ్ సెటిల్ మెంట్ చేయాలని, అలాగే 60 సంవత్సరాల కారణంతో ఆప్కాస్ నుండి తొలగించిన కార్మికుల స్థానంలో వారి పిల్లలను ఆప్కాస్ లో పెట్టుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు ప్రభుత్వ జీవో ప్రకారం జీతాలు ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనం రూ.24,000 ఇవ్వాలన్నారు. అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులు అందరికీ కొబ్బరినూనె, సబ్బులు, చెప్పులు, యూనిఫామ్ వెంటనే ఇవ్వాలన్నారు. కార్మికులు అందరికీ మాస్కులు, గ్లౌజ్ లు, రక్షణ పరికరాలు ఇవ్వాలన్నారు. డ్రైవర్ ల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ఈఎస్ఐ, ఈపిఎఫ్ లు వ్యక్తిగత ఖాతాలో జమచేయాలన్నారు. అన్ని డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని, 15 రోజులలో పరిష్కారం కాకపోతే, ఏ క్షణంలో నైనా సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు ఎండ్లూరి ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, సీపీఐ నాయకుడు కే.నాగరాజు, బి.రాజేష్, జి.అంకయ్య, గుర్రం వేణు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి 25 వేల రూపాయలు ప్యాకేజీ

విశాలాంధ్ర- ముత్తుకూ రు: మండలంలోని ప్రతి కుటుంబానికి 25 వేల రూపాయల మత్స్య కార్యతర ప్యాకేజీ కమిటీ చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకానికి వర్ధన్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మత్స్య కళాశాలలో గ్యాస్ కనెక్షన్లు, పెరటి కూరగాయల విత్తనాలను గిరిజన కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రకాల ఇబ్బందులు కారణంగా కొందరికి పూర్తి గా 25 వేల రూపాయలు వేయడంలో జాప్యం జరుగుతుందని తప్పనిసరిగా కొద్ది రోజులు గవదలు ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయి 25 వేల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన. ఆయన తెలిపారు. గిరిజన కుటుంబాలు సరైన పోషకాహారాన్ని తీసుకోలేకపోతున్నారని అలాంటివారికి పోషక విలువలు కలిగిన కూరగాయ విత్తనాలను పంపిణీ చేస్తున్నామన్నారు. 215 మంది గ్యాస్ లేని కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మండలంలోని ఎనిమిది వందల ముప్పై గిరిజన కుటుంబాలకు విత్తనాలను పంపిణీ చేశామన్నారు. అనంతరం కృష్ణపట్నం గ్రామంలోని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముత్తుకూరులో స్థానిక ఎస్సై శివకృష్ణారెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరపు సుగుణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి,, విజయలక్ష్మి, సర్పంచులు జనార్దన్ రెడ్డి, బూదురు లక్ష్మి,, కృష్ణవేణి, హరిక హారిక, ఆలపాక సీనయ్య, నాయకులు కాకుటూరు లక్ష్మణ్ రెడ్డి, ఇస్సనాక చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అగ్రవర్ణాలకు 10 శాతం
ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ శుభ పరిణామం

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరే షన్): అగ్రవర్ణాల పిల్లలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించడం శుభ పరిణామమని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. నెల్లూరులోని జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అగ్రవర్ణాల యువత సరైన ఉపాధి అవకాశాలు లేక విదేశాలకు సైతం వెళ్లే పరిస్థితులు నెలకొన్నాయని, ఈ డబ్ల్యూ ఎస్ కింద పది శాతం రిజర్వేషన్ కల్పిస్తే కనీసం కొంతమందికైనా ఉపాధి అవకాశాలు, మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయని అన్నారు. కాపులకు కూడా ఐదు శాతం రిజర్వేషన్ కల్పించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలపై హర్షం వ్యక్తం చేశారని గునుకుల కిషోర్ గుర్తు చేశారు.

నిరక్షరాస్యులను గుర్తించండి: ఎంపీడీవో

విశాలాంధ్ర- సీతారామపురం: కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పి. ఐజాక్ ప్రవీణ్ ఆధ్వర్యంలో అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ అంకారావు సమక్షంలో అక్షర చైతన్యం 2 కార్యక్రమం గురించి మండలం లోని అన్ని సచివాలయాలకు సంబంధించిన వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, మహిళా శిశు సంక్షేమ కార్యదర్శిలకు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో వాలంటీర్స్ ద్వారా నిరక్షరాస్యులను గుర్తించి కార్యాచరణ ప్రణాలిక తయారుచేసుకొని అందరినీ నూరు శాతం అక్షరాస్యులుగా తయారు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ చదవడం, వ్రాయడం నేర్చుకొనే విధంగా వాలంటీర్ ల ద్వారా నేర్పించాలని తెలిపారు.జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా ప్రతి నిరక్షరాస్యుడు ని అక్షరాస్యుడి గా మారుతూ మనిషికి ఒక మొక్క నాటి పర్యావరణం కాపాడాలని ఆయన సూచించారు . ఇఓపియర్డి భార్గవి పాల్గొని వెల్ఫేర్ అసిస్టెంట్ లకు,మహిళా పోలీసులకు అక్షర చైతన్యం-2 గురించి దిశా నిర్దేశం చేశారు. గతంలో జరిగిన అక్షర చైతన్యం ఫేస్- 1 లో మండలంలో చాలామందిని అక్షరాస్యులుగా తీర్చడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు మరియు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతి ప్రదానం

విశాలాంధ్ర- ఉదయగిరి: పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మారుతున్న కాలంలో పోలీసుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎస్ఐ అంకమ్మ బహుమతులు ప్రదానం చేశారు. బుధవారం పట్టణంలోని ప్రగతి జూనియర్ కాలేజీలో పోటీలో గెలుపొందిన మొదటి బహుమతి కంభంపాటి జయశ్రీ రెండో బహుమతి షేక్ సాధియ మూడో బహుమతి షేక్ జాస్మిన్ లకు బహుమతులను ఎస్ ఐ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తనతో ఉన్నత విద్యను అభ్యసించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు కాలేజీ సిబ్బంది మైనుద్దీన్ భాస్కర్ మౌలాలి షబ్బీర్ రాజశేఖర్ రెడ్డి పలువురు సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

దోమల నివారణకు ఫాగింగ్

విశాలాంధ్ర- కందుకూరు: మండల పరిధిలోని విక్కిరా లపేట గ్రామంలో ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ గంగవరపు సునంద తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సూచనల మేరకు వర్షాకాలం సందర్భంగా గ్రామంలో దోమ నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామ పెద్దలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధికార ప్రతినిధి గంగవరపు వెంకట్రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్య విని...కార్యదీక్షకుడై

విశాలాంధ్ర -కందుకూరు: గ్రామంలోని సమస్య విని కార్యదీక్షకుడై ముందుకు నడిచి గ్రామస్తుల సమస్యను పరిష్కరించడంలో తనదైన ముద్ర వేసుకున్న పలుకూరు సర్పంచ్ వీరమల్లి శీనుకు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నారు. వర్షాకాలంలో గ్రామంలోని మెయిన్ రోడ్డు బురదమయం కావడంతో గ్రామస్తులు కాలనీ ప్రజలు ప్రయాణం చేయాలంటే భయాందోళనకు గురయ్యేవారు. అంతేకాకుండా గ్రామంలోని మురుగునీరు వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో మెయిన్ రోడ్డు పైకి మురుగునీరు వచ్చి చేరటంతో దుర్వాసనతో గ్రామస్తులు ఇబ్బందులకు గురయ్యేవారు. గ్రామంలోని ప్రధాన సమస్య లైన మెయిన్ రోడ్డు సైడ్ కాలవల ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అధికారులు చుట్టూ తిరిగి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. దీర్ఘకాలిక సమస్యగా ఉన్న మెయిన్ రోడ్డు సైడ్ కాలువల ఏర్పాటు చేయాలని గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకొని వెళ్లారు. దీంతో దీర్ఘకాలిక సమస్యలైన మెయిన్ రోడ్డు, సైడ్ కాలనీ ఏర్పాటు చేయాలని కోరుతూ గడపగడప కు మన ప్రభుత్వ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు. ప్రధాన సమస్యల వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. దీర్ఘకాలిక సమస్యలపై సర్పంచ్ ప్రత్యేక దృష్టి పెట్టి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. దీర్ఘకాలిక సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

నేటినుంచి ఓటర్ల అభ్యంతరాల స్వీకరణ: కమిషనర్

విశాలాంధ్ర-నెల్లూరు (కార్పొరేషన్): నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ఓటర్ల నమోదు, అభ్యంతరాలు, మార్పు చేర్పుల వివరాలను నేటి నుంచి డిసెంబర్ నెల 8 వ తేదీ వరకు చేపట్ట నున్నామని కమిషనర్ హరిత తెలియజేసారు. స్థానిక ఈ.ఎస్.ఆర్. ఎమ్ పాఠశాలలో స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2023 కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించి డ్రాఫ్ట్ ఎలెక్టోరల్ రోల్ పబ్లికేషన్ ను విడుదల చెసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓటు హక్కును వినియో గించుకోవడం ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించాలని సూచిం చారు. నూతన ఓటర్ల నమోదుపై ప్రజలంతా అవగాహన పెంచుకుని ఓటరు నమోదుకు ప్రోత్సహించాలని కమిషనర్ కోరారు. అనంతరం నూతనంగా రూపొందించిన ఓటరు లిస్టును ప్రజలకు చదివి వినిపించారు. నూతన ఓటరు లిస్టును అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాల్లో ప్రదర్శిస్తామని, అభ్యంతరాలు ఉంటే తెలపాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నిర్మలానంద బాబా, డిప్యూటీ తహశీల్దార్ శైలజా కుమారి, బి.ఎల్.ఓ సూపర్వైజర్ కృష్ణ కిషోర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

లైసెన్సులు లేకుండా వాహనాల నడిపితే చర్యలు: ఎస్ఐ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: లైసెన్సు లు లేకుండా వాహనాలు నడిపితే కఠినచర్యలు తప్పవని ఎస్ ఐ. వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని వలేటివారిపాలెం బస్టాం డ్ కూడలిలో వాహనాలను తనిఖీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలు నడిపే వారికి తగుసూచనలు, సలహా లు, నిబంధనలను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరికి భద్రత చాలా ముఖ్యమని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న సందర్భంలో హెల్మెట్లు కూడా ధరించి ప్రయాణం చేయాలని అన్నారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎన్నో విధాలుగా ప్రచారాలు నిర్వహిస్తుందని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు వారికి సంబంధించిన డ్రైవింగ్ లైసెన్సు పత్రాలను వారి దగ్గరే ఉంచుకోవాలని అన్నారు . ఒక మోటర్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించటం లాంటి సంఘటనలు జరగకూడదని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు ప్రకారమే వాహన చోదకులు తమ ప్రయాణాలు చేసుకోవాలని అన్నారు. ఆటోలు ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పని సరిగా నిబంధనలను పాటించాలన్నారు. ఒకవేళ ఎవరైనా అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఈ సందర్భంగా పలు వాహనాలను ఆపి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలోహెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరాజు, కానిస్టేబుల్ తాత బాలాజీ పాల్గొన్నారు.

కేంద్రంలో బీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-కందుకూరు: దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బిసి ల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా మెరుగైన చర్యలు తీసుకోవాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం కందుకూరు నియోజక వర్గ అధ్యక్షుడు కుంచాల వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం ఆయన కార్యాలయం లో సంఘం సభ్యులతో సమావేశాన్ని నిర్వ హించారు. బిసి ల సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతికి ప్రభుత్వాలు నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. నేటికీ కేంద్రం లో బిసి సంక్షేమ మంత్రిత్వశాఖ లేకపోవడం బిసి ల పై ప్రభుత్వాలకు ప్రేమ లేదు అని చెప్పేందుకు నిదర్శనమని ఆయన విమర్శించారు. తక్షణమే కేంద్రం లో బిసి సంక్షేమ మంత్రిత్వశాఖ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

తెల్లపాడు జడ్పీ హై స్కూల్ లో పరుగు పందెం పోటీలు

విశాలాంధ్ర-కలిగిరి: కలిగిరి మండలంలోని తెల్లపాడు జడ్పీ హై స్కూల్ లో పలు రకాల ఆటల పోటీలు జరిగాయి. ఈ పోటీలలో అండర్ 17 విభాగంలో డి. మోహన సంగీత 100%వీ, 400వీ% పరుగు పందె లో మొదటి స్థానం, షాటపుట్ లో మూడవ స్థానం, వర్స 1500 లో మొదటి స్థానం,200 స్థానంలో రెండవ స్థానం సాధించింది. నవ్య డిస్క్ 2 లో రెండవ స్థానం 400 మీటర్ ల పరుగు పందం లో 3 వ స్థానం. మరియు శిరీష జావలిన్ లో మొదట స్థానం సాధించింది. అండర్ 14 బాలికల విభాగం లో లక్ష్మి కుమారి లాంగ్ జంప్ లో 2 వ స్థానం 100 మీటర్ ల పరుగు పందం లో 3 వ స్థానం సాధించింది. సాయి 200 మీటర్ పరుగు పందం లో మొదటి స్థానం 400 మీటర్ ల పరుగు పందం లో 2 వ స్థానం సాధించింది. చైత్ర డిస్క్ త్రో లో 2 వ స్థానం సాధించింది. మాధురి షార్ట్ ఫుట్ లో 3 వ స్థానం సాధించింది. అండర్ 17 బాలుర విభాగం లో 1500 మీటర్ ల పరుగు పందం లో బాల దినేష్ మొదటి స్థానం సాధించాడు. అనీల్ జావలిన్ త్రో లో 3 వ స్థానం సాధించాడు. అండర్ 14 బాలుర విభాగం లో 100

న్యాయసేవాధికార సంస్థ ద్వారా చట్టాలపై అవగాహన

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు న్యాయ సహాయం అందిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి సి. యామిని అన్నారు. బుధవారం జిల్లా మహిళా ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి సి. యామిని మాట్లాడుతూ, చట్టాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన బాధిత కుటుంబాలకు న్యాయం అందేలా 1995లో న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా చట్టాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ చట్టాలపై అవగా హన కలిగి వుండాలని, దేశంలో ఉచిత న్యాయ సేవలకు అర్హులైన ప్రతి మహిళకు ఎస్సీ, ఎస్టీలకు, కార్మికులకు, దివ్యాంగులకు, వృద్ధులకు, పిల్లలకు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సేవలు పొందే హక్కు ఉందన్నారు. సేవలకు అర్హులైన వారు, కక్షిదారులు పైసా ఖర్చు చేసుకోకుండా ఉచిత సేవలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పొందవచ్చునని జిల్లా జడ్జి తెలిపారు. కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయడానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎంతో తోడ్ప తోందన్నారు. ప్రజలకు న్యాయ సేవలను మరింతగా చేరువ చేయడానికి 1995లో ఈ చట్టం అమలులోకి రావడం జరిగిందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా గ్రామ స్థాయిలోని బాధిత కుటుంబాలకు న్యాయ పరమైన సహాయ సహకారాలు అందిస్తు న్నారన్నారు. ఇంకా న్యాయ సేవల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం వుందన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రతి సచివాలయ పరిధిలో మహిళా పోలీసులను ఏర్పాటు చేశారన్నారు. గ్రామ స్థాయిలో వుంటున్న మహిళా పోలీసు, అంగన్వాడీ టీచర్, ఎ.ఎన్.ఎం లకు చట్టాలపై, మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందుతున్న సేవలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించినట్లైతే గ్రామీణ ప్రజలకు న్యాయ పరమైన సలహాలు, సేవలు మరింతగా అందే అవకాశముందన్నారు. నేడు మహిళల్లో, పిల్ల ల్లో రక్తహీనత పెద్ద సమస్యగా వుందని, అలాగే సమాజంలో బాల్య వివాహాలను అరికట్టడం, మహిళా విద్యను ప్రోత్సహించడం, మూఢా నమ్మకాలు, ఆచారాలను అరికట్టడం, కుటుంబ నియంత్రణ పాటించడం, మాతృ మరణాలు తగ్గించడంలో ఐసిడిఎస్ అధికారులు కీలక పాత్ర పోషించాలన్నారు. ఇప్పటికీ సమాజంలోని ఎస్.సి.,ఎస్.టి కాలనీల్లో మూఢ విశ్వాసాలు, నమ్మకాలు వున్నాయని, వాటిని రూపుమాపేందుకు ప్రతి ఒక్కర కృషి చేయాలన్నారు. మెరుగైన సమాజం వైపు అందరినీ తీసుకెళ్లడానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఎస్.పి సి.హెచ్. విజయ రావు మాట్లాడుతూ నేడు సమాజంలో వివిధ సమస్యలపై అనేక కేసులు నమోదు కావడం జరుగుతోందని, ఆ పరిస్థితుల్లో అర్హులైన బాధిత కుటుం బాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా న్యాయ పరమైన సేవలందిస్తున్నారన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందిస్తున్న న్యాయ సేవలపై ఐసిడిఎస్ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం వుందన్నారు. ఎస్.సి., ఎస్.టి కాలనీలో అవగాహన కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహాయ సహకారాలు అభినందనీయమన్నారు. తొలుత జిల్లా న్యాయసేవాధికార సేవా సంస్థ కార్యదర్శి ఎం. శ్రీనివాసులు నాయక్, న్యాయసేవాధికార సేవా సంస్థ సేవలను గురించి, చేపడుతున్న అవగాహన కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం దివ్యాంగురాలైన విద్యార్థిని సుచరితకు ల్యాప్ టాప్, పలువురి వృద్ధులకు వినికిడి సాధనాలు, అలాగే ఉపాధి హామీ పథకం కింద పలువురికి జాబ్ కార్డు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్. పిడి సౌజన్య, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ శ్ వి.బి. అనురాధ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సురేష్, ఐ.సి.డి.ఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరక్షరాస్యులను గుర్తించాలి

విశాలాంధ్ర -కొడవలూరు: మండల పరిధిలోని నిరక్షారాస్యులను గుర్తించాలని ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం ఆదేశించారు. కొడవలూరు మండల పరిషత్ కార్యక్రమంలో బుధవారం అక్షర చైతన్యం రెండవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ రాత్రులలో నిరక్ష రాస్యులకు చదువులు చెప్పాలని వారిని చైతన్యం చేయాలని సూసించారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు వారికీ అవగాహన కల్పించాలని ఆయన సూసించారు. నిరక్ష రాస్యులందరికి వారం రోజులలోపు పుస్తకాలు అందచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

రూ.70 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 16వ వార్డు బాలకృష్ణారెడ్డి నగర్ లో 70 లక్షల రూపాయలతో సిసి రోడ్లను నిర్మిస్తున్నామని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. బాలకృష్ణ రెడ్డి నగర్ లో బుదవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానలు, వరదలు వచ్చినప్పుడు ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి ఎంపీ గ్రాంట్ కింద మొదటి విడతగా రూ.70 లక్షలతో బాలకృష్ణారెడ్డి నగర్ సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మిస్తున్నామని తెలిపారు. ఒక్కొక్క వార్డుకు రూ. 10 లక్షల చొప్పున మునిసిపాలిటీ లోని 40 వార్డులకు రూ.4 కోట్ల నిధులు వెచ్చిస్తున్నామని తెలిపారు. నాణ్యతలో రాజీ లేకుండా నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. నాణ్యత విషయంలో రాజీ పడకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిం చాలన్నారు. మట్టి రోడ్లు ఉన్న చోట మొదట ప్రాధాన్యతగా సిమెంట్ రోడ్లను నిర్మిస్తామని తెలిపారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, రామాయపట్నం పోర్టు పనులు కూడా త్వరిత గతిన జరుగుతున్నాయన్నారు. ఎయిర్ పోర్టు కూడా కావలి సమీపంలో రాబోతుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా తుమ్మలపెంట రోడ్డు అధ్వానంగా తయారైందన్నారు. వాటి పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి, వైసీపీ నాయకులు కనమర్లపూడి వెంకట నారాయణ, కామరాజు, తిరువీధి ప్రసాద్, కసపర్తి రాజశేఖర్, తల్లపనేని ప్రభాకర్, మాజీ వార్డ్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకు చర్యలు

విశాలాంధ్ర-కందుకూరు: మాతా శిశు ఆరోగ్యం, సురక్షిత మాతృత్వానికి రక్తహీనత నివారించడం ప్రధానం అని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి స్వాతి తెలిపారు. బుధవారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమానికి హాజరైన గర్భవతులను ఉద్దేశించి డాక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న ఐరన్ %ఒ% ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని సూచించారు. సదరు మాత్రలు ప్రతి ఎఎన్ యం దగ్గర అందుబాటులో వున్నాయని, ప్రతి గర్భవతి తప్పనిసరిగా రోజూ రాత్రి పనిద్రపోయే ముందు ఒక మాత్ర వేసుకోవాలని సూచించారు. ఈ ఐరన్ మాత్రలను క్రమానుసారం తీసుకోవడం వలన కాన్పు సమయంలో వచ్చే పలు ఇబ్బందులను తొలగిపోయి సురక్షిత ప్రసవం జరగడమే కాకుండా, పుట్టే బిడ్డ కూడా ఆరోగ్యంగా వుంటుందని, అలాగే పుట్టిన బిడ్డల్లో పుట్టుకతో వచ్చే అనేక రకాల ఆరోగ్య సమస్యలను కూడా నివారించవచ్చునని తెలిపారు. 39 మంది గర్భవతులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ప్రమాదకర పరిస్థితులలో వున్న గర్భవతులను గుర్తించి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాతి తో పాటు సిహెచ్ఓ అనురాధ, పిహెచ్ వరలక్ష్మి, పర్యవేక్షక సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర- ఉదయగిరి: ప్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించి ఉపాధ్యాయులను ఆదుకోవాలని డెమోక్రాటిక్ పి ఆర్ టి యు నెల్లూరు జిల్లా అధ్యక్షులు సి హెచ్ వి. మధుసూదన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఉపాధ్యాయుల బదిలీ షెడ్యూల్ కూడా విడుదల చేయాలని కోరారు. జిల్లా పరిషత్ జూనియర్ కళాశాలల్లో సిబ్బందిని శాశ్వత ప్రాతి పాదికన నియ మించాలని, మున్సిపల్ ప్రధానోపాధ్యాయులకు డి డి ఓ అధికారాలు కల్పించాలని, ఎయిడెడ్ సిబ్బందికి కూడా ఉద్యోగ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచి ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. అంతే కాకుండా ఉపాధ్యాయులు తమ కుటుంబ అవసరాల కోసం నిల్వ చేసుకున్న పి ఎఫ్ లోన్ల చెల్లింపు తీవ్ర ఆలస్యం అవుతుందని కనీసం ఐదు నుండి ఆరు నెలల సమయం పడుతుంద నిదానివల్ల ఉపాధ్యా యుల కుటుంబాలు అప్పుల ఊబిలో కురుకొని పోతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.

టీడీపీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

- కావలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాలేపాటి

విశాలాంధ్ర - కావలి : టీడీపీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని కావలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మాలేపాటి సుబ్బానాయుడు అన్నారు. బుధవారం కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె పంచాయతీలోని రామాలయం వద్ద నుండి "జగనన్న - బాదుడే బాదుడు" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్బానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మన్నంగిదిన్నె పంచాయితీకి సంబంధించిన టీడీపీ నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సుబ్బానాయుడు మన్నం గిదిన్నె పంచాయితీలో టీడీపీ బలోపేతానికి చేయవలసిన కార్యాచరణపై చర్చించారు. ప్రతి ఒక్కరితో మాట్లాడి పార్టీ గెలుపుకి తమ వంతుగా అందించు సలహాలను స్వీకరించారు. ఓటర్ల జాబితాలో ఉన్న అవకతవకలపై అవగాహన కలిగి ఉండాలని, ఓటర్ల వెరిఫికేషన్ చేసి తెలుగుదేశం పార్టీచే నియమించబడిన బూత్ కన్వీనర్లు ప్రతి ఓటరుతో మమేకమై ఉండాలని సూచించారు. తదుపరి గ్రామంలో వైసీపీ ప్రభుత్వంలో మధ్యతరగతి వారు పడుతున్న ఇబ్బందులను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, రూరల్ ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు మోర్ల వెంకట్రావు, మాజీ సర్పంచ్ దేవరకొండ కోటేశ్వరరావు, సూరిశెట్టి సురేష్, ఉదయగిరి కోటేశ్వరరావు, శ్రీహరి, బ్రహ్మయ్య, ఎంపీటీసీ జంపాని శ్రీనివాసులు, ఉప్పాల మాల కొండయ్య, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి బాల గురు స్వామి పాల్గొన్నారు.

అధికారుల తీరుపై అసహనం

విశాలాంధ్ర-కందుకూరు: కొండి కందుకూరు గ్రామం పై అధికారులు వ్యవహరిస్తున్న తీరు ఆవేదన కలిగిస్తుందని కొండికందుకూరు సర్పంచ్ కుమ్మర బ్రహ్మయ్య ఓ ప్రకటన లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతానికి సహాయ, సహకారాలు అందించాలని కోరిన అధికారులు ఆ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు తన దృష్టికి తీసుకొని రావటంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారో చెప్పాలన్నారు. అదే విధంగా తనకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అవసరం లేని చోట సైడ్ కాలవలు ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. పంచాయతీ పరిధిలోని రెండు ఎస్సీ కాలనీలకు తాగునీరు సమస్యను సృష్టించి ప్రజలకు తాగునీరు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగిల్ ఫేస్ ద్వారా నీటి సరఫరా అవుతుంటే ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విద్యుత్ ట్రాన్స్ఫారంను తొలగించి, మోటార్ కు విద్యుత్ కనెక్షన్ లేకుండా చేశారని చెప్పారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని పలు మార్లు అధికారులను ఆశ్రయించిన ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. అంతే కాకుండా గ్రామంలో చిన్నపాటి గొడవలను సామరస్యంగా పరిష్క రించాల్సిన అధికారులు కేసులు కట్టి గ్రామంలో వివాదా లు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. వాస్తవాలను కప్పిపుచ్చి శాసనసభ్యులకు అవాస్తవాలు తెలియజేస్తూ సమస్యలను పక్క దారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం పనిచేసే సర్పంచ్ కి సహకరిం చాల్సింది పోయి అధికారులు ప్రతిపక్ష పాత్ర పోషించడం ఆవేదన కలిగిస్తోందని అన్నారు.

ప్రతి పంచాయతీని మోడల్ పంచాయతీలా అభివృద్ధి

ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి పంచాయతీలో ప్రభుత్వ కార్యాలయ సముదాయాలన్ని ఒకే చోట ఉండేలా చర్యలు తీసుకుని ప్రతి పంచాయతీని మోడల్ పంచాయతీలా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సంగం మండలం కొరిమెర్ల సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికి పూలమాలల వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కొరిమెర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయంలో ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కొరిమెర్ల గ్రామం లోని అరుంధతీయవాడ, ఎస్సీ కాలనీ, హరిజనవాడ, నీలాయపాళెం, బీసీ కాలనీలలో విస్తృతంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాల తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో మర్రిపాడు మండలం చిలకపాడు పంచాయతీలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయాలు అన్ని ఒకే చోట ఉండి వైసీపీ ప్రభుత్వ అభివృద్ధికి చిరునామాల కనిపిస్తున్నాయని, నియోజకవర్గంలో వీలైనంత వరకు అలాంటి మోడల్ పంచాయతీల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. నియోజకవర్గం నుడా పరిధిలో విలీనం కావడంతో డిసెంబర్ లో 10వేల పక్కాగృహాలు నిర్మించేందుకు అనుమతులు లభిస్తాయని. ఏడాదిలోపు నిర్మాణాలు పూర్తి చేసి లబ్దిదారులకు అందచేసేలా చూస్తామని అన్నారు. నిరుద్యోగుల కోసం జాబ్ మేళా నిర్వహించగా 500 మంది వరకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఐటీఐ, డిగ్రీ పై చదువులు చదివిన మరో 3 వేల మంది నిరుద్యోగులు ఉన్నట్లు గుర్తించామని. వారికి సైతం ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలసి ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించామని, త్వరలోనే నిధులు మంజూరు చేస్తారని అన్నారు. వచ్చే ఏడాదిలో అభివృద్ధి పనులు పూర్తవుతాయని అన్నారు. ప్రస్తుతం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అభివృద్ధి పనులను గుర్తించి వాటికి నిధులు మంజూరు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు రావుల లక్ష్మి, సర్పంచ్ మీరమ్మ, సీనియర్ నాయకులు కంటాబత్తిన రఘునాథరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు దేవసహాయం, పీయేసీయస్ అధ్యక్షుడు పందిళ్లపల్లి శివకుమార్ రెడ్డి, సర్పంచ్ లు ఆనం ప్రసాద్ రెడ్డి, వెంకయ్యనాయుడు, , శ్రీనివాసులు రెడ్డిమానికల చందన్ కుమార్, నేతలు మల్లి, ప్రసాద్ రెడ్డి, కరీముల్లా, అనిల కుమార్ రెడ్డి, గుండాల బాలచంద్రారెడ్డి, సూరా శ్రీనివాసులరెడ్డి, పగడాల రఘురామయ్య, కాకు మధు తహశీల్దారు జయవర్ధన్, ఎంపీడీఓ గోపి, హౌసింగ్ ఏఈ కరీముల్లా, శ్రీనివాసులు, వెంకయ్య, సచివాలయ అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

చిన్నారులకు రుచికరమైన భోజనం వడ్డించాలి: సర్పంచ్

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: పాఠశాలకు వచ్చే చిన్నారులకు మధ్యాన్న భోజనం రుచికరంగా చేసి వడ్డించాలని చుండి సర్పంచ్ ఇరుపని సతీష్ అన్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజల సమస్యల పరిష్కారం తో పాటు ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యత పరిశీలించటం తన బాధ్యత అని భావిం చిన చుండి గ్రామ సర్పంచ్ ఇరుపని సతీష్ బుధవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో హాజరు శాతం, వసతులు పరిశీ లించారు. బుధవారం 94మంది విద్యార్థులు హాజరయ్యారు. అనంతరం మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని తనిఖీ చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు. అనంతరం రుచికర భోజనం వడ్డిం చాలని సూచించారు. ఫిర్యాదు వస్తే సహించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ తో పాటు ప్రధానోపాధ్యాయులు దావులూరి సుజాత పాల్గొన్నారు.

మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు కృషి చేయండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వర్షాకాలపు సమస్యలను దృష్టిలో ఉంచుకుని పట్టణ శివారు ప్రాంతాల్లోని అన్ని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు స్థానికంగా మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు కృషి చేయాలని నగర కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 1/1, 1/2 కోదూరు పాడు సచివాలయాన్ని కమిషనర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల అమలు రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించి, సచివాలయం పరిధి లోని గృహాలు, కమర్షియల్ భవనాలన్నింటికీ చెత్త సేకరణ బిన్స్ పంపిణీ చేసారా అని విచారించారు. కమర్షియల్ ఆస్థి పన్నులతో పాటు, ఇంటింటి చెత్త సేకరణకు యూజర్ చార్జీల వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సచివాలయం కార్యదర్శులకు ఆదేశించారు. మంచినీటి కుళాయిల నూతన కనెక్షన్ల మంజూరుకు ప్రజల్లో అవగాహన పెంచాలని, అనుమతులు లేని కనెక్షన్లపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యదర్శులంతా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ప్రతిరోజూ తప్పక ధరించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జానా నాగరాజు పాల్గొన్నారు.

గడగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని 10వ డివిజన్ ఎన్.డి.ఆర్. లేఅవుట్, ఉస్మాన్ సాహెబ్ పేట, తదితర ప్రాంతాలలో నగర ఎమ్మెల్యే డాక్టర్ పి. అనీల్ కుమార్ గడప గడపకు మన ప్రభుత్వం 55వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక సమస్యల గురించి అడిగి తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు లాగా జగనన్న ప్రభుత్వం ముందుకు తీసుకెళుతోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కిన్నెర ప్రేమ్ కుమార్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

తప్పులు లేని ఓటరు జాబితానే లక్ష్యం: ఆర్డీవో

విశాలాంధ్ర- బిట్రగుంట: కావలి నియోజక వర్గంలోని 314 పోలింగ్ కేంద్రాలలో బుధవారం ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ ప్రచురించినందున ఆయా పోలింగ్ కేంద్రాల పరిశీలనలో భాగంగా కావాలి ఆర్డీవో సేన నాయక్ బోగోలులోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొత్స వారం నుండి 30 రోజులపాటు బూత్ లెవెల్ అధికారులు సూపరువైజర్లు ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎలాంటి తప్పులు లేని ఓటరు జాబితాను తయారు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇకనుండి ప్రతి మూడు నెలలకు ఒకసారి కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం జరుగుతుందని దానితోపాటు చనిపోయిన వారి పేర్లు రెండు చోట్ల ఓట్లు ఉన్న వారి పేర్లు శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లను తొలగిస్తామన్నారు. మార్పులు చేర్పుల విషయంలో వారానికి ఒకసారి అన్ని రాజకీయ పార్టీల నాయకులతో చర్చిస్తామని పట్టభద్రుల నియోజకవర్గం ఓట్లకు సంబంధించి 17091 దరఖాస్తులు వచ్చాయని ఈనెల 23వ తేదీ నుండి వాటిపై పరిశీలన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహశీల్దార్ లక్ష్మీనారాయణ కూడా ఉన్నారు.

నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలపై జిల్లా అధికారుల విచారణ

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం కప్పరాళ్ల తిప్పకు చెందిన ఒక వ్యక్తి నాయుడు పేటలో నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగం చేస్తున్నాడని బోగోలు తహశీల్దారు కార్యాలయం నుండి ఈ నకిలీ కుల ధ్రువీకరణ పత్రం జారీ అయిందని జిల్లా కలెక్టరుకు అందిన ఫిర్యాదు మేరకు బుధవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి వెంకటయ్య సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి పరిమళ కప్పరాళ్ళతిప్ప, తహశీల్దార్ కార్యాలయాలలో విచారణ చేపట్టారు. విషయం తెలుసుకున్న పలువురు ఎరుకల సంఘం నాయకులు జిల్లా అధికారులతో పాటు కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి శీనా నాయకును కలిసి బోగోలులో జారీ అవుతున్న నకిలీ కుల ధ్రువీకరణ పత్రాలపై లిఖితపూర్వక అర్జీలు సమర్పించారు. విచారణ ఇప్పుడే మొదలైందని పూర్తి వివరాలు సేకరించిన మీదట ఈనెల 16న నెల్లూరులో కలెక్టర్ విచారణ లోపు నివేదికను జిల్లా అధికారులకు సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు సముద్రాల దావీదు బోగిరి యోహాను ప్రభాకర్ అరుణమ్మ మోషు సురేష్ వరుణ్ వెంకటేశ్వర్లు శ్రీనివాసులు పాల్గొన్నారు.

పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలం లోని వెపీనాపి ఆరో గ్య కెంద్రం వైద్యాధికారి పర్యే క్షణలోమండలం లోని ప్రతి బుధవారం,శనివారాలు అంగ న్వాడి కేంద్రాల్లో అప్పడే పుట్టి న బిడ్డనుండి 2 సంవత్సరాల లోపు పిల్లలకి సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాలు వారికి వయ స్సుకి తగ్గట్టు డోసు ప్రకారం వేశారు. రాపూరు సెక్టార్ లోని రాపూరు 1,2 లోని అంగన్వాడి కెంద్రము లోని పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజ ర్, అరోగ్య సిబ్బంది, ఎఎన్ఎం లు,అశావర్కర్లు పాల్గొన్నారు.

హిందూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పంచాయతీ పరిధి లోని (చింత మాను బడి)హిందూ పాఠశాల లో బుధవారం 39 మంది పిల్లలకు గాను 29 మంది పిల్లలొచ్చా రని మధ్యాహ్నం మెను ప్రకారం కురగాయల అన్నం,ఆకు కూర, ఉడికించిన గుడ్డు,చిక్కి పెట్టడం జరిగిందని హెడ్ మాస్టర్,ఉపా ధ్యాయులు తెలియజెసారు. నా డు నేడు పనుల్లో వంటి గింది ని ర్మాణం పనులు జరుగుతున్నాయి.

సంక్షేమ పథకాలతో ప్రజల అభివృద్ధే లక్ష్యం

- గడపగడపకు మన ప్రభుత్వంలో మంత్రి కాకాణి

విశాలాంధ్ర-మనుబోలు: ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందిసున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం సర్వేపల్లి నియోజక వర్గం మనుబోలు మండల కేంద్రంలో నాలుగో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. మంత్రి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యా యంగా పలకరిస్తూ వారికి అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేసి, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలతో గ్రామాల్లో ప్రజల జీవన స్థితి గతులు పూర్తిగా మారిపోయాయని, ప్రతి ఒక్కరూ ఆర్థికంగా స్థిరపడి ఆనందంగా జీవించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా ఏ గడపకు వెళ్లిన ప్రజలు తమ ప్రభుత్వ పాలన పట్ల నూటికి నూరు శాతం సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ప్రస్తుతం తమ ముఖ్యమంత్రి అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు గతంలో ఎవరైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, వారు ఆర్థిక స్వావలంబన సాధించేలా పనిచేస్తున్నామన్నారు. ఈ మూడేళ్ల పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ మేరకు అందాయో తెలుసుకోవడం, అర్హత ఉండి అందక పోతే అందించడం, గ్రామాలకు సంబంధించి ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులను చేపట్టడమే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తు న్నామ న్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సచి వాలయాల ద్వారా వారి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తు న్నామన్నారు. గ్రామాలకు సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టి గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిట్టమూరు అనితమ్మ, ఎంపీపీ వజ్రమ్మ, ఎంపీటీసీలు కల్పన రాజేశ్వరమ్మ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహశీల్దారు సుధీర్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు పంచాయతీరాజ్ డిఈ చంద్రశేఖర్ ,విద్యుత్ఎఈ రవికుమార్ ,హౌసింగ్ ఏఈ రవికుమార్ ,కార్తీక్ ,వైసిపి నాయకులు ,బొమ్మిరెడ్డి అరగోపాల్ రెడ్డి, చిట్టమ్మ అజయ్ కుమార్ రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్ మనుబోలు ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి దాసరి మహేంద్ర వర్మ,దువ్వూరు సుధాకర్ రెడ్డి ,దువ్వూరు సుబ్బారెడ్డి ,చేడిమాల బుజ్జి రెడ్డి, వెంకటరమణారెడ్డి, ముంగర రవీంద్ర రెడ్డి, సూరపనేని కిషోర్ నాయుడు ,బొమ్మిరెడ్డి మధుసూదన్ రెడ్డి, వెంకట సుబ్బయ్య యాదవ్, అడపాల శివ కుమార్ రెడ్డి, తులసీరామ్ యాదవ్, భాస్కర్ రెడ్డి శశి కుమార్ రెడ్డి, గండాల ఆదినారాయణ , చాంద్ భాషా ,హర్షవర్ధన్ రెడ్డి, కొమ్మలపూడి సర్పంచ్ బందెల వేణుగోపాల్, కాగితాల పూరు సర్పంచ్ ఏడుకొండలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుంజి రమేష్, మండల కోఆర్డినేటర్ బొమ్మిరెడ్డి మహేష్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: ఈ నెల 14 నుంచి 20 టవతేదీ వరకు జరగ నున్న 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రచార పోస్టర్ ను మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కుమార్ రాజా పాల్గొన్నారు.

కోవూరు లో ఒంగోలు జాతి దూడలు పంపిణీ

డిఎల్‌డిఎ చైర్మెన్ విజయకుమార్

విశాలాంధ్ర- కోవూరు: చింతల దేవి పామ్ నుండి ఒంగోలు జాతి మగ దూడలను బుధవారం కోవూరు లోని ప్రభుత్వం పశు వైద్య శాలలో జిల్లా డిఎల్‌డిఎ చైర్మెన్ గొల్లపల్లి విజయకుమార్, జేడీ, మహేశ్వర, డిఎల్‌డిఏ ఈఓ సోమయ్య చేతులు మీదుగా అర్హులైన రైతులకు మగ దూడలను ఉచితంగా పంపిణీ చేసారు. ఒంగోలు జాతి అభివృద్ధి ప్రభుత్వం లక్ష్యం అని చైర్మన్ అన్నారు. రాష్ట్రీయగోకుల్ మిషన్ ద్వారా దూడలను రైతులకు సరఫరా చేస్తున్నట్లు అన్నారు. టిఎంఆర్ ఫీడ్ మందులు సబ్సిడీ పై ఇస్తున్నట్లు, దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సోమయ్య అన్నారు. అల్లూరు, వెంకటాచలం మండలం రైతుకు ఈరోజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో డీఎల్‌డీఏ డైరెక్టర్ మల్లికార్జున, అల్లూరు డాక్టరు నరేష్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జాతీయ సేవరత్న అవార్డుకు బోగోలు వాసి ఎంపిక

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీ యాదవ పాలానికి చెందిన మద్దిబోయిన శేషాద్రి యాదవ్ ను జాతీయ సేవారత్న అవార్డుకు ఎంపిక చేసినట్లు ఎంపిక కమిటీ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022వ సంవత్సరంలో ఉత్తమ సంఘ సేవకునిగా నవంబర్ 13వ తేదీ ఢిల్లీలో జరిగే ఆలిండియా బహుజన రైటర్స్ మూడవ జాతీయ సమావేశంలో ఈ అవార్డును శేషాద్రికి అందజేస్తా_మన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ఎం గౌతమ్ రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాల బాల శైలజ పాల్గొన్నారు.

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర- బిట్రగుంట: బిట్రగుంట రైల్వే పరిధిలోని వెంకటేశ్వర పాలెం కావలి రైల్వేస్టేషన్ల మధ్య దిగువ మార్గాన 222/10-12 కిలోమీటర్ల వద్ద బుధవారం గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే జీఆర్‌పిఎస్‌ఐ అరుణకుమారి తెలిపారు. చనిపోయిన వ్యక్తికి సుమారు 45 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉంటుందని వారానికి ఓసారి వచ్చే గయా సూపర్ ఫాస్ట్ రైలు కిందపడి మరణించాడని ఆమె తెలిపారు.

జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి: డ్వామా పీడీ

విశాలాంధ్ర -బిట్రగుంట: బోగోలు మండలంలో జరుగుతున్న నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా నిర్మిస్తున్న జగనన్న శాశ్వత గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని లేఅవుట్లలో లబ్దిదారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతోపాటు చెల్లింపులు త్వరితగతిన చేపట్టాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథకసంచాలకుడు బోగోలు మండల ప్రత్యేక అధికారి డి వెంకట్రావు బుధవారం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మండలంలో నిర్మాణంలో ఉన్న పలు లేఅవుట్లను కావలి ఆర్డిఓ సేనానాయక్ తో కలిసి ఆయన పరిశీలించారు. లబ్దిదారులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తాసిల్దార్ లక్ష్మీనారాయణ ఎంపీడీవో గోవిందరావు గృహ నిర్మాణ శాఖ ఏఈ వెంకటయ్య ఉపాధి హామీ ఇందిర క్రాంతి పదం అధికారులు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

నేడు గర్ల్స్ హాస్టల్‌లో దుప్పట్లు, నోటు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర- మనుబోలు: సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రజా నాయకుడు, ప్రతి ఇంటి పెద్ద బిడ్డ, రైతు బాంధవుడు వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం ఉదయం 9 గంటలకు మనుబోలు గర్ల్స్ హాస్టల్లో విద్యార్థులకు దుప్పట్లు, నోటు పుస్తకాలు, పెన్స్ పంపిణీ చేస్తామని, గర్ల్స్ హాస్టల్ విద్యార్థులతో కలిసి కేక్ కటింగ్ చేస్తామని ఈ కార్యక్రమానికి మనుబోలు మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పిడూరు మాజీ సర్పంచ్ మన్నెమాల సాయి మోహన్ రెడ్డి కోరారు.

అక్షర చైతన్యం 2 పై శిక్షణ

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: అక్షర చైతన్యం కార్యక్రమం రెండవ దశ ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం లింగసముద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపిడిఓ కట్టా శ్రీనువాసులు ఆధ్వర్యం లో మండలం లోని సచివాలయం సిబ్బంది అయిన వెల్ఫేర్ అసిస్టెంట్ లకు, మహిళాపోలీస్ లకు, పంచాయతీ కార్యదర్శులకు అక్షర చైతన్యం-2 పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కట్టా శ్రీనువాసులు మాట్లాడుతూ అక్షర చైతన్యం -2 కార్యక్రమాన్ని మండలం లోని అన్ని సచివాలయాల లో ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని అన్నారు. ఇప్పటికే గ్రామాలలో గుర్తించిన లబ్ది దారులను కేంద్రాలకు హాజరయ్యేలా చేసి వారందరిని 100 శాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. జగనన్న పచ్చతోరణంలో భాగంగా మండలం లోని గుర్తించబడిన ప్రతి నిరక్షరాస్యుని చేత ఒక మొక్కను నాటించి ఆ మొక్క ను సంరక్షించే లా ప్రేరేపించాలని, ప్రతిరోజూ కేంద్రాలను నిర్వహిస్తూ లబ్దిదారులు క్రమం తప్పకుండా కేంద్రాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అక్షర చైతన్యం 2వాచకాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవికుమార్, ఈఓ (పీఆర్ ఆర్డీ)జె. శ్రీనివాసులరెడ్డి, పర్యవేక్షకులు ఎస్.వెంకటరెడ్డి, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

హోప్ ఆధ్వర్యంలో ఫుడ్ డిస్ట్రిబ్యూషన్

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: హెూప్ (హెల్పింగ్ ఆర్గనైజేషన్ ఫర్ పీపుల్ ఎంపవర్మెంట్) సంస్థ ఆధ్వర్యంలో ఫుడ్ పాకెట్స్ బుధవారం పంపిణీ జరిగినది. నెల్లూరు రాజుపాలెంకు చెందిన గుమ్మడి అంకయ్య జ్ఞాపకార్థం వారి కుటుంసభ్యులు సాయి, హరిత సహకారంతో, నెల్లూరులోని బారాషాహిద్ దర్గా వద్ద 60 మందికి అన్నం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో హెూప్ సంస్థ నిర్వాహకులు అయిన నెల్లూరు లా కాలేజ్ విద్యార్థులు వినేష్, మనోజ్, వైష్ణవి, ప్రియ, సుదర్శన్, మస్తాన్, జనార్ధన్, కిరణ్,సుధీర్, సనత్ పాల్గొన్నారు.

శివాలయ ప్రధాన పూజారికి సతీ వియోగం

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు లోని శివాలయం ప్రధాన అర్చ కులు కారంచెడు కోటీశ్వరావు సతీమణి కారంచెడు రాజేశ్వరమ్మ అనారోగ్య కారణంగా బుధ వారం తెల్లవారు జామున రాపూ రు శివాలయం వీధిలోని వారి స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. గురువారం ఉదయం దహన సంస్కారాలు నిర్వహిస్తారని, వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

ఘనంగా గొట్టిపాటి రవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- ఉలవపాడు : కరేడు గ్రామంలో తెలుగు యువత ఆధ్వర్యం లో గొట్టిపాటి రవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ వేడుకల్లో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి బర్తడే కేక్ కట్ చేసి, అందరికీ స్వీట్స్ పంచడం జరిగింది ఈ జన్మదిన వేడుకల్లో పార్టీ పెద్దలు, యువత సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి గ్రామ సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షులు బంగారు రెడ్డి , ప్రధాన కార్యదర్శి పెల్లేటి హరిబాబు , గ్రామ తెలుగు యువత అధ్యక్షులు మద్దెల శ్రీధర్ అల్బూరి కృష్ణారెడ్డి , పీత కోటయ్య , గంజి కోటేశ్వరరావు కరేటి గోపాల్ గడ్డం నవీన్ , కొల్లి వెంకటరమణ, మల్లవరపు వెంకట్రావు, రేగలగడ్డ శ్రీనివాసులు, పెల్లేటి పోల్ రెడ్డి, పోటు వెంకట్రావు, రేగలగడ్డశ్రీనివాస్ తేజ , వలి, తెలుగు యువత సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఘనంగా ములాయం సింగ్ యాదవ్ సంస్మరణ సభ

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: సమాజ్ వాదీ లోహియా వాహిని జాతీ య కార్యదర్శి ఏ హరీష్ యాదవ్ ఆధ్వర్యంలో నేతాజీ ములాయం సింగ్ యాదవ్ సంస్మరణసభ నెల్లూరులోనే టౌన్హాల్ రీడింగ్ రూమ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా డాక్టర్ మాదాల రాజేష్ ,. జి.సుధాకర్ యాదవ్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పాడి లీలా మోహన్ ,పి.ఆదిత్య సాయి, యు. మురళీకృష్ణ ,వెంటరమణ ,రావురమేష్ ,వాసురు హరి కుమార్ ,పృథ్వీ రాజ్ ,జోసెఫ్ పాల్గొన్నారు.

వ్యాస రచన వక్తృత్వ క్విజ్ పోటీలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సొసైటీ ఫర్‌ది అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ నెల్లూరు చాప్టర్ వారి ఆధ్వర్యం లో నేషన ల్ లైబ్రరీ వీక్ (నవంబర్ 14-20,2022) పుర స్కరించుకొని, జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల (బాలికలు), దర్గామిట్ట నందు విద్యార్థులకు "హౌ టు ఇంప్రూవ్ రీడింగ్ హాబిట్స్ అమాంగ్ ది స్కూల్ చిల్డ్రన్" అనే అంశం మీద వ్యాసరచన, వక్తృత్వ మరియు జనరల్ నాలెడ్జ్ మీద క్విజ్ మొదలగు కార్యక్రమాలను నిర్వహించారు. నెల్లూరు చాప్టర్ చైర్మన్ ఈ కిరణ్ కుమార్ తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో గ్రంథాలయాల విశిష్టతను, విద్యార్థులలో పుస్తక పఠనం ఆవశ్యకతను, ఆసక్తిని పెంపొందించుటకు తోడ్పడుతాయని కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందిం చిన స్కూల్ ప్రధానో పాధ్యాయురాలు సిరి వెన్నెల ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులందరూ ఎంతో ఆసక్తితో పై పోటీలలో పాల్గొనడం ఎంతో ఆహ్వానించదగ్గ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ విజయ మహేష్ కుమార్ కూడా పాల్గొన్నారు.

వృద్ధులకు నిత్యావసర సరుకులు, దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వసు జ్యోతి చారిటబుల్ ట్రస్ట్, రూట్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బుజబుజ నెల్లూరు నక్కల కాలనీలోని గల ఆస్థాన చిష్టియ మహిళా మండలిలో వృద్ధులకు నిత్యావసర సరుకులు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఫొటోగ్రాఫర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీధర్, పి.ఎం.పి గౌరవ సలహాదారు అనుమల జయప్రకాష్ మాట్లాడుతూ వయసు మీరిన ప్రతి ఒక్కరూ వృద్ధులేనని, వారిని చిన్నచూపు చూడరాదన్నారు. వారు తమ జీవిత కాలంలో వారి పిల్లలకు చేసిన సేవలు వారు వారికి నేర్పిన నడవడిక, విద్యాబుద్ధులు ఏ పిల్లలు మరిచిపోకూడదన్నారు. వయసు మీరిన వారికి అవస రమైన అన్ని సౌకర్యాలు పిల్లలు అందజేసి నప్పుడు ఇలాంటి వృద్ధుల ఆశ్రమాల అవసరమే ఉండదని, ప్రతి కుటుం బంలోని పిల్లలు తమ బాధ్యతలను గుర్తెరిగి తమ చంటి పాపలతో సమానంగా తల్లి దండ్రులను కూడా చూసుకోవాల్సిన బాధ్యత వారి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వసు జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్. జె. వసుంధర, రూట్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, రాజేష్, మన్సూర్, ఉపాధ్యాయులు సుభహాన్, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

అనిల్‌కుమార్ యాదవ్‌కు ఎమ్మెల్యే ప్రశంసలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మాజీ మంత్రి, నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్‌కి కోవూరు నియోజవర్గ ప్రజలు తరఫున కోవూర్ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అనిల్ కుమార్ యాదవ్ మంత్రిగా ఉన్నప్పుడు ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి సహకారంతో సెంట్రల్ గవర్నమెంట్ తో మాట్లాడి నెల్లూరు - కోవూరు 4లైన్ రోడ్ ని శాంక్షన్ చేయించి కోవూరు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేసిన అనిల్ కుమార్ యాదవ్‌కి ధన్యవాదా లు తెలుపు కుంటున్నామన్నారు. హైదరాబాద్ సికింద్రాబాద్ లాగా నెల్లూరు - కోవూరు జంట నగరాలుగా ఏర్పడి ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని దీనికి అనిల్ కుమార్ యాదవ్ ఎంతో కృషి చేస్తున్నారని వయసులో చిన్నవాడైనా అభివృద్ధిలో దూసుకెళ్తున్నాడని ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ప్రశంసించారు.

పథకాలు అందరికీ అందాలి

విశాలాంధ్ర- ముత్తుకూరు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలు కింది స్థాయిలో ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపట్టాలని ఎంపీపీ గండవరపు సుగుణ అధికారులను కోరారు. బుధవారం మండల పరిషత్ సాధారణ సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా తాగునీరు, పంచాయతీ రాజ్, హౌసింగ్, వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్, ఇరిగేషన్, ఆర్టీసీ, రోడ్లు భవనాల శాఖ, సోషల్ వెల్ఫేర్ శాఖ, మత్స్యశాఖ విద్యుత్, అధికారులు ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను కూడా సభ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఎంపీపీ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి, విజయలక్ష్మి అడిగిన పలు సమస్యలకు ఆయా శాఖల అధికారులు కూడా వివరణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ గండవరం సుగుణ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి వారికి అర్థమయ్యేలా కిందిస్థాయి అధికారులు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె కోరారు. సంక్షేమ పథకాలు అందనివారు సచివాలయాల వద్దకు వెళ్లి సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మనోహర్ బాబు, ఎంపీడీవో ప్రత్యూష, కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మణరావు, వివిధ శాఖల ఇంజనీర్లు, అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

నెల్లూరు నగరానికి అనీల్ చేసింది నిల్: టీడీపీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు సిటీ టిక్కెట్ రాదని గ్రహించిన అనీల్.. మూడు నియోజకవర్గాల్లో తిరిగి.. మళ్లీ నెల్లూరుకు వచ్చాడని టీడీపీ సిటీ ఇన్చార్జి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను గ్రహించి.. చెత్త పన్ను తగ్గిస్తానని ప్రకటించాడని విమర్శించారు. గత రెండేళ్లుగా చెత్తమీద పన్ను వెయ్యొద్దని తాము పోరాటాలు చేశామని ఆయన గుర్తు చేశారు. నెల్లూరులోని మినిబైపాస్ రోడ్డులో ఉన్న టీడీపీ కార్యాలయంలో కోటంరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆయన ఇంకా ఏమన్నారంటే చెత్త పన్ను తగ్గిస్తామని అనీల్ కుమార్ చెప్పాడని రెండేళ్ల నుంచి కడుతున్న పన్నులను వెనక్కి ఇప్పించాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతుంటే అవన్ని అనీల్ కు పట్టలేదన్నారు. సిటీ టిక్కెట్ రాదనే అనుమానంతో వేరే నియోజవకర్గాల్లో తిరిగాడని.. అక్కడ వాళ్లు తరిమేసరికి మళ్లీ సిటీకి వచ్చాడని ఎద్దేవా చేశారు.

బార్ మూసెయ్యకపోతే ఆందోళన

నిత్యం ప్రమాదాలకు కేరాప్ గా మారిన సింహపురి హాస్పటల్ జంక్షన్ వద్ద ఉన్న బార్ ను మూసెయ్యకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కోటంరెడ్డి హెచ్చరించారు. ప్రజల ప్రాణాలు పోతుంటే అనీల్ తన స్నేహితుడితో కలిసి జంక్షన్ వద్ద బార్ ఏర్పాటు చేయించడాని ధ్వజమెత్తారు. దాంతో పాటు సాయిబాబా ఆలయం వద్ద ఉన్న వైన్ షాపు ను కూడా మూసెయ్యలన్నారు. పిట్టి సత్యనాగేశ్వర రావు, మామిడాల మధు, ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, ప్రశాంత్, కువ్వారపు బాలాజీ, జాఫర్ షరీఫ్, జహీర్, పుట్టా అజయ్ రెడ్డి, వినుకుల సుధాకర్ రాజు పాల్గొన్నారు.

నెల్లూరు అపోలో షుగర్ క్లినిక్

- అందుబాటులో నిపుణులైన వైద్యులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లాలో షుగర్ వ్యాధిగ్రస్తులకు శుభవార్త అందించింది అపోలో స్పెషాలిటీ హాస్పిటల్. షుగర్ వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేకంగా షుగర్ క్లినిక్‌ను ప్రారంభించారు. ముత్తుకూరు రోడ్డు ,రాంజీ నగర్, పినాకిని అవెన్యూలో ఏర్పాటుచేసిన అపోలో షుగర్ క్లినిక్ ను నెల్లూరు అపోలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరామ్ సతీష్, అపోలో షుగర్ క్లినిక్స్ ఆపరేషనల్ హెడ్ పి.కృష్ణ, నెల్లూరు అపోలో ఆసుపత్రి సీనియర్ ఎండో క్రెయినాలజిస్టులు డాక్టర్ నిషితా రెడ్డి, డాక్టర్ రామ్మోహన్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల వరకు ఈ షుగర్ క్లినిక్ అందు బాటులో ఉంటుందని తెలిపారు. నెల్లూరులోని కొత్త క్లినిక్ మధుమేహాన్ని నిర్వహించడానికి, చికిత్స చేయడానికి 360-డిగ్రీల పరిష్కారాలను అందిస్తుంది. ఇది మధుమేహం నిర్వహణలో విజయవంతమైన పరివర్తన విధానంగా నిరూపించబడిన నిపుణుల ద్వారా నిరంతర పర్యవేక్షణతో, ఎండోక్రైన్ సమస్యలకు సంరక్షణను అందిస్తుంది. అదనపు సమగ్ర సేవలు, సాంకేతిక పరిష్కారాలలో ఆహారం, జీవనశైలి నిర్వహణ, ఔషధం పాటించే కార్యక్రమం, నిరంతర గ్లూకోజ్ నిర్వహణ వంటివి ఉన్నాయి. మిగిలిన షుగర్ హాస్పిటలకు భిన్నంగా అపోలో షుగర్ క్లినిక్ లో డాక్టర్ కన్సల్టేషన్, ల్యాబ్ సౌకర్యం, ఫార్మసీ, కంటి పరీక్షలు, డైట్ కన్సల్టేషన్, ఇన్సులిన్ పంప్, గ్లూకోమీటర్, పాదాల పరీక్ష, వంటి సేవలను ఒకే దగ్గరికి అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. నిష్ణాతులైన వైద్యులు ఈ అపోలో షుగర్ క్లినిక్ లో దయాబెటిక్ రోగులకు వైద్య సేవలు అందిస్తారని స్పష్టం చేశారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా 33 నగరాల్లో100కి పైగా అపోలో షుగర్ క్లినిక్‌ల ద్వారా 5లక్షలకు పైగా షుగర్ వ్యాధిగ్రస్తులకు సేవలు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. దయాబెటిస్‌ను ఉత్తమంగా నిర్వహించడంలో ప్రజలకు సహాయపడే లక్ష్యంతో 2015లో స్థాపించబడిన అపోలో షుగర్ క్లినిక్‌లు మధుమేహం చికిత్స లో సమగ్ర విధానాన్ని ఉపయోగిస్తోంది. ఇది ఎండోక్రినాలాజికల్ సమస్యలకు సంరక్షణను అందిస్తోంది. రోగుల శ్రేయస్సుకు ఎల్లప్పుడూ మొదటి స్థానం ఇవ్వబడినందున, రోగులు క్లినిక్‌లో, ఇంట్లో లేదా మరెక్కడైనా మెరుగవడానికి సహాయం చేస్తుంది. అనేక రకాల మధుమేహం మరియు ఎండోక్రైన్ రుగ్మతలకు చికిత్స చేస్తూ, 33 నగరాల్లోని 100 క్లినిక్‌లు, నెట్‌వర్క్‌లు, 100 మంది అర్హత కలిగిన దయాబెటాలజిస్టులు, ఎండోక్రినాలజిస్టులు, డైటీషియన్లు, కౌన్సెలర్లు, దయాబెటిస్ అధ్యాపకుల ఉమ్మడి ప్రయత్నం ద్వారా 5 లక్షల మంది మధుమేహ జీవితాలను తాకింది. సహాయం, పరిస్థితిని నిర్వహిం చడానికి. మధుమేహం, ఎండోక్రైన్ సంక్లిష్టతలను నివారించడానికి, చికిత్స చేయడానికి 360-డిగ్రీల పరిష్కారాలు, నిపుణుల ద్వారా నిరంతర పర్యవేక్షణతో, వైద్యం పట్ల ఆశాజనకమైన రూపాంతర విధానంగా నిరూపించబడ్డాయి. అపోలో షుగర్ క్లినిక్‌లు రాత్రిపూట కూడా దయాబెటిస్ హెల్త్ కోచ్‌లు, ఎమర్జెన్సీ డాక్టర్ సపోర్ట్ (టెలిఫోనికల్గా) ద్వారా నిరంతర సంరక్షణను అందించడానికి క్లినిక్‌లకు మించిన సేవలను అందిస్తాయి. నెల్లూరు జిల్లా షుగర్ వ్యాధిగ్రస్తులకు మెరుగైన సేవలను అందించాలన్న సంకల్పంతో అపోలో షుగర్ క్లినిక్ ను నెల్లూరులో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అపోలో షుగర్ క్లినిక్ వైద్యుల అపాయింట్మెంట్ కోసం 1800 103 10 10 మా టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలన్నారు. అంతేకాకుండా ఇప్పటివరకు ఎక్కడా లేనివిధంగా వాట్సాప్ ద్వారా కూడా వైద్యులు తమ సలహాలు సూచనలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు 62. కోట్లతో టెండరు

కోవూరుకు మహర్దశ: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కోవూరు: కోవూరు మండలం పరిధిలో గల పడుగు పాడు, వెంకటేశ్వర పురం నుండి ఇనమడుగు హై వే వరకు కేంద్ర ప్రభుత్వం నిధులు 62.72లక్షలు రూపాయలు తో 8లైన్ రోడ్డు విస్తరణ కు టెండర్ లు పూర్తి అయినట్లు మాజీ మంత్రి, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి అన్నారు. కోవూరు కు మహర్థశ వచ్చిందన్నారు. వేగూరు పంచాయతీ లో గడప గడప కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి నెల్లూరు ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ చొరవతో కేంద్ర ప్రభుత్వం నిధులు తో మంజూరు అయిందన్నారు. అనిల్ సూత్రదారి, రోడ్లు విస్తరణ అభి వృద్ధికి కృషి చేసి, కోవూరు నియోజకవర్గం లోచరిత్ర లో నిలిచి పోయే విదంగా పెద్ద రహ దారి పునరుద్దరణకు 63కోట్లు తెచ్చి పెట్టిన ఘనత అనిల్ కె దక్కిందని ఎమ్మెల్యే ప్రసన్న కృతజ్ఞతలు తెలిపారు. దీంతో ఇనమడుగు రూపురేకలు మారుతున్నట్లు చెప్పారు, నెల్లూరు కొత్త పెన్నా బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేస్తే, సికింద్రాబాద్, హైదరాబాద్ జంట నగరాలు లాగా. కోవూరు. నెల్లూరు ఉండ బోతుందని అన్నారు, ఏపీసీం జగన్ మోహన్ రెడ్డి, సహా కారం తో తమ ప్రాంతం అభి వృద్ధికి నోచుకోవడం వరమన్నారు. కేంద్ర ప్రభుత్వం రోడ్డు ట్రాన్స్ పోర్ట్ హైవే శాఖ పర్యవేక్షణ లో పనులు చేపట్టనున్నట్లుఅన్నారు. ఇందులో 8కోట్లు భూసేకరణకు. 4కోట్లు రూపాయలు, ఎలక్ట్రికల్ పనులు, వివిధ లైన్లుఅమరికి కొరకు ఈ నిధుల్లో కేటాయించినట్లు ఎమ్మెల్యే అన్నారు. ఈ రోడ్డు విస్తరణ 9మాసాల్లో పూర్తి చేస్తారని అన్నారు. రోడ్డు విస్తరణ పొడవు 2.4కిలో మీటర్లు వరకు ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న ట్రాపిక్ ను క్రమంబద్దికరించేందుకు వెసులు బాటు ఉంటుంది, కోవూరు ప్రజలు ఎదురు చూస్తున్న కల నెరవేరింది, నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి నెల్లూరు బ్యారేజి నుండి, రాక పోకల కు కూడ, సౌకర్యవంతంగా ఉంది, ఎట్ట కేలకు, రింగ్ రోడ్లు కోవూరు లో ఉండడం పట్ల రూపు రేకలు మారుతోంది, స్థానిక ఎమ్మెల్యే ప్రసన్న చొరవతో నెల్లూరు లాగా కోవూరు, ఇనమడుగు, పడుగు పాడు, అల్లూరు, విడవలూరు, బుచ్చి, కొడవలూరు, మండలం నుండి వాహనాల రాక పోకలకు సులభంగా వుందని, జిల్లా చరిత్ర లో నే ఇటువంటి అభి వృద్ధి చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. మాజీ మంత్రినెల్లూరు సిటీ ఎమ్మెల్యే పోలు బోయినఅనిల్ కుమార్ యాదవ్ రోడ్డు విస్తరణ కు చేసిన కృషి ఎనలేనిదని, 63కోట్లు రూపాయలు కేంద్ర ప్రభుత్వంనిధులు మంజూరు చేయించి, కోవూరు నియోజకవర్గం లో ఇనమడుగు హైవే వరకు ఏర్పాటు ఎంతో గొప్ప పని అని, ఇదంతా అనిల్ కె దక్కిందని ప్రసన్న అన్నారు, గడప గడప కార్యక్రమం లో ఇంత వరకు 32సచివాలయం లు, సుమారు,31వేల కుటుంబాలను పరామర్శించి పర్యటన చేసినట్లు ఎమ్మెల్యే అన్నారు. అధికారులు, వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు సచివాలయం, సిబ్బంది. వాలంటీర్స్ అందరూ బాగా పని చేస్తూ, ఏపీసీం జగన్ చేసిన సంక్షేమ ఫలాలు ప్రజలకు చేరవేయడంలో సఫలీ కృతులు అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమం లో, డిఏఏబి చైర్మెన్, దొడ్డం రెడ్డి, నిరంజన్ బాబు రెడ్డి, తహసీల్దార్. పద్మజ, ఎంపీడీఓ శ్రీహరి, సీఐ, రామకృష్ణ రెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ శ్రీలత పచ్చిపాల రాదయ్య,ఎంపీపీ పార్వతి, వైస్ ఎంపీపీ శివుని నరసిహహులు రెడ్డి, నీలప రెడ్డి ప్రసాద్ రెడ్డి, నలుబోలు సుబ్బారెడ్డి వైసీపీ నాయకులు శివ, మహేష్ యాదవ్ రామిరెడ్డి మల్లి కార్జున్ రెడ్డి, నల్లపరెడ్డి రాజేంద్ర కుమార్ రెడ్డి, కాటం రెడ్డి, దినేష్ రెడ్డి చంద్ర, సచివాలయం సిబ్బంది. వాలంటీర్స్,పాల్గొన్నారు.